క్లుప్తంగా

రోడ్డు భద్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ ప్రదీప్‌కుమార్

జైనథ్: రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఎంవీఐ ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని భోరజ్ చెక్‌పోస్ట్ వద్ద రోడ్డ భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పోస్టర్‌ను వాహనాలకు అతికించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత పాటించడం వల్ల చాలావరకు ప్రమాదాలు అరికట్టవచ్చని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తమవెంట వాహన ధ్రువపత్రాలు తెచ్చుకోవాలన్నారు. ఏఎంవీఐ భిక్షపతి, ఎస్‌హెచ్‌ఏఐ పీఆర్వో కేసర్‌సింగ్, సూపర్‌వైజర్ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగం కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

ఇచ్చోడ: 61 ఏళ్ల వయసుపైబడిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగం కల్పించాలని సంఘం నాయకులు కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ తుకారాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తూ జీవో జారీ చేసిందని గుర్తుచేశారు. వీఆర్‌ఏల వారసుల చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్ క్యాడర్ పోస్టులు నిర్ణయించిందని తెలిపారు. ఆ జీవో ప్రకారం వారసులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. వీఆర్‌ఏ నరేశ్, వీఆర్‌ఏల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గుండె వైద్యశిబిరానికి స్పందన



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ అమోల్

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన లభించింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చిన్న పిల్లల కార్డియాలజిస్ట్ డాక్టర్ అమోల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారిని పరిశీలించిన వైద్యులు అవసరమైన చికిత్స కోసం హైదరాబాద్ రావాలని సూచించారు. అపోలో ఆస్పత్రి ఆధ్వర్యంలో అవసరమైన వారికి ఓసీఓగ్రాం, ఓపెన్‌హార్ట్ సర్జరీ వంటి తదితర వైద్యసేవలు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో ఇప్పటికే మూడు శిబిరాలు నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో డైస్ మేనేజర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

వినికిడి లోపం ఉన్నవారికి ఉపకరణాలు

ఆదిలాబాద్‌టౌన్: వినికిడి లోపం ఉన్న 18 ఏళ్ల లోపు గల వారికి 'హియర్ ను' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు డీఈవో ప్రణీత ప్రకటనలో తెలిపారు. ఈనెల 2న ఆదిలాబాద్‌లోని భవిత కేంద్రంలో, 3న ఉట్నూర్‌లోని ఏహెచ్‌ఎస్ వికాసం పాఠశాలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అవసరమైన వారికి సంబంధించిన కొలతలు తీసుకొని ఉపకరణాలు అందించనున్నట్లు తెలిపా రు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

తుడుందెబ్బ కార్యవర్గం

బోథ్: తుడుందెబ్బ సొనాల మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జుగ్నక్ మారుతి, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా సంగ్రామ్, ఉపాధ్యక్షులుగా లాలూరాం, దన్వే ప్రకాశ్, కుమ్ర మాణిక్ రావ్, సిడాం మాణిక్ రావ్, ప్రధాన కార్యదర్శిగా రాయిసిడాం జకేష్, కోశాధికారిగా సిడాం దత్తు, సాంస్కృతిక కార్యదర్శిగా ఉయిక లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా సిడాం హేమన్‌రావ్, గెడం బండు, మారుతి, భీంరావ్, కార్యదర్శులుగా తొడసం భీంరావ్, మేస్రం భీంరావ్, సలహాదారుగా నైతం దేవురావ్, రాయిసిడాం ఇస్రు, తొడసం లక్ష్మణ్, సోయం బాపూరావ్, ఆత్రం గంగారాం, ఆత్రం గోవింద్, కుడ్మెత దేవ్‌రావ్ ఎన్నికయ్యారు.

'గల్లీ నుంచి ఢిల్లీ వరకు' సీట్లు సాధించాలి

• జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క



మావలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఆదిలాబాద్‌రూరల్: రాబోయే రోజుల్లో జరగనున్న గల్లీ నుంచి ఢిల్లీస్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు సాధించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ నెల 2న సీఎం రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లి, కేస్లాపూర్ పర్యటన సందర్భంగా మావల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆదిలాబాద్ అసెంబ్లీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇంద్రవెల్లి సెంటిమెంట్ పాటిస్తూ మొదటి సభ ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నారన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంత రం పలువురు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు పటేల్ రమేశ్‌రెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, బాలూరి గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, దిగంబర్‌రావ్ పాటిల్, ఆనంద్‌రావ్ తదితరులున్నారు.

ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయాలి

ఇచ్చోడ: ఈనెల 2న ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. మండల కేంద్రంలోని రాయల్‌ప్యాలెస్‌లో బుధవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం పలువురు కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు నరేశ్‌జాదవ్, తుల అరుణ్, మహిమూద్ ఖాన్, ప్రఫుల్‌చందర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, ఎంపీటీసీ జాహెద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సీతక్కను కలిసిన నాయకులు

ఉట్నూర్‌రూరల్: వైద్యశాఖలో స్టాఫ్‌నర్సు, ఇతర ఖాళీలు భర్తీచేయాలని కోరుతూ ఏజెన్సీ ఆదివాసీ యూత్ ఫోరం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందించారు. ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది చదువుకున్నారని, జీవో 68 అమలు చేసి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గేడం నిరంజన్, నాయకులు ఉన్నారు. అదే విధంగా మండల అధ్యక్షుడు ఖయ్యూం, కలీం పాషా, నాయకులు తదితరులు సీతక్కను కలిశారు. రాష్ట్రంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ లకు గుర్తింపు ఇవ్వాలని శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వాలని, కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ పునఃప్రారంభించాలని వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రాలు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బోథ్: మంత్రి సీతక్క సమక్షంలో బోథ్, సొనాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. నియోజకవర్గ నాయకుడు ఆడె గజేందర్, ఏఐసీసీ విచార్ విభాగ్ తెలంగాణ కోఆర్డినేటర్ తుల అరుణ్ సమక్షంలో నాయకులు పోశెట్టి, పలువురు చేరారు.

నార్నూర్: ఇంద్రవెల్లిలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాం నాయక్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతకొన్నేళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో నివాసముంటున్న గిరిజనేతరుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. వారి సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఏజెన్సీలో సాగుచేస్తున్న దళిత రైతులకు పహాణీ పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోఖండే దేవురావు, నాయకులు బ్రిజులాల్, జాక్రుల్లా ఖాన్, సత్తార్, కైలాస్‌నాయక్, నిజాముద్దీన్, ఆడే దిగంబర్, హైమద్, ఆడే వసంత్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే ప్రశ్నించేతత్వం



అవగాహన కల్పిస్తున్న యశోద

ఆదిలాబాద్‌టౌన్: చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే మహిళలు, యువతుల్లో ప్రశ్నించేతత్వం అలవడుతుందని జిల్లా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ యశోద అన్నారు. జిల్లాకేంద్రంలోని జనశిక్షణ సంస్థాన్ కేంద్రంలో సఖీ, మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన లేకపోవడంతోనే హింసకు గురవుతున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, సురక్ష బీమా యోజన పథకాలు, మహిళ చట్టాలు, గర్భస్థ శిశులింగ నిర్ధారణ నిషేధ చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, మహిళ హక్కులు, మహిళ సాధికారత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సఖీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు, సైబర్ క్రైమ్, పోక్సో, గృహ హింస చట్టం గురించి కేస్ వర్కర్ నాగమణి వివరించారు. జనశిక్షణ సంస్థాన్ కేంద్రం ట్రైనర్, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

కైలాస్‌నగర్: పట్టణంలోని ప్రధాన చౌక్‌ల్లో ఫుట్‌పాత్‌పై ప్రమాదకరంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శైలజను కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎన్టీఆర్ చౌక్‌లో అగ్నిమాపక శాఖ కార్యాలయానికి అనుకుని ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. వాటిని వెంటనే తొలగించాలని కోరారు. అలాగే పట్టణంలోని ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణల తొలగింపునకు త్వరలో కార్యాచరణ సిద్ధం చేస్తామని బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు బండారి సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు సర్టిఫికెట్ల పంపిణీ

ఆదిలాబాద్‌రూరల్: తమిళనాడు రాష్ట్రంలో కోయల్ పట్టిలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు గిరిజన సంక్షేమశాఖ పీజీ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోడం చందన్ బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాకేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విట్టి భీంరావు, విట్టి రాంకుమార్, కిరణ్‌కు వీటిని అందించారు. జిల్లా గిరిజన క్రీడలఅధికారి కొరెడ్డి పార్థసారథి, హెచ్‌ఎం నారాయణరావు, ఎస్‌ఓ గోపాల్ పాల్గొన్నారు.

5న అంతర్రాష్ట్ర రోడ్డు పనులు ప్రారంభం



భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న

తాంసి: భీంపూర్ మండలంలోని ధనోర నుంచి కరంజి(టి) వరకు ఉన్న అంతర్రాష్ట్ర రోడ్డు పనులు ఈనెల 5న ప్రారంభిస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని అర్లి(టి) గ్రామంలో సర్పంచ్ తమ కుమారుడి వైభవ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కుమురం భీం విగ్రహాన్ని మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం కుమురం భీం కృషి చేశారని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తుచేశారు. మండల ప్రజల ప్రధాన సమస్యగా ఉన్న అంతరాష్ట్ర రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. టెక్నికల్ సమస్యతోపాటు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశంతో నిర్మాణంలో కొంత ఆలస్యమైందన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధుల కొరత ఉందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పనులు ప్రారంభించాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేశ్, సర్పంచ్ రమలక్ష్మన్న, తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, ఆదివాసీ సంఘం నాయకులు నాందేవ్, వినోద్, లక్ష్మణ్, దిలీప్ గ్రామ అధ్యక్షుడు రామయ్య, పార్టీ కన్వీనర్ నాగయ్య, నాయకులు చిల్కూరి సంజీవ్ రెడ్డి, నితిన్, ప్రవీణ్, అఫ్రోజ్, ఉల్లాస్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనపై సమావేశం



మాట్లాడుతున్న ఆర్డీవో స్రవంతి

కైలాస్‌నగర్: పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆదిలాబాద్ ఆర్డీవో స్రవంతి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024పై బుధవారం ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తన కార్యాలయ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, చేర్పుల కోసం నియోజకవర్గ పరిధిలో అందిన దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆమె వివరించారు. ఈనెల 8న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నట్లుగా వెల్లడించారు. సమావేశంలో తహసీల్దార్లు ఎస్.శ్రీనివాస్, శ్రీనివాస్, డీఏవో వర్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరామర్శ

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన తిప్పిరెడి స్వామిరెడ్డి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు ఆడె గజేందర్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకుడు ఆడె వసంత్‌రావ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్‌రెడ్డి, నియోజకర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నాయకులు రాజురెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రావణిల్‌రెడ్డి, సాయికిరణ్, రాజేశ్వర్‌రెడ్డి, లింగారెడ్డి ఉన్నారు.

నేరడిగొండ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో జక్కుల రోహిత్ వంశీ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్ బుధవారం బుద్ధికొండలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడే వసంతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ప్రఫుల్‌చందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నాయకులు క్లైం నారాయణరెడ్డి, కపిల్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి నరోత్తంరెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో బుధవారం నూతన అంగన్‌వాడీ భవనాన్ని సర్పంచ్ లింబాజీ ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సాయినంద, ఉప సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ పూర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రియ, సుజాత ఉన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: గణతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ పంచాయతీ సెక్రటరీగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మావల సెక్రటరీ మహేందర్‌ను బుధవారం సన్మానించారు. మావల జెడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, ఎంపీపీ దర్శనాల సంగీత, ఎంపీడీవో సునీత, మావల, బట్టి సావర్‌గాం, వాఘాపూర్ సర్పంచులు ప్రమీల, రాగం గంగమ్మ, మయూరి, వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, నల్ల రాజేశ్వర్, దశరథ్, ఏపన్ పాల్గొన్నారు.

బోథ్: ఇటీవల రెవెన్యూశాఖలో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసపత్రం అందుకున్న సునీతను తహసీల్దార్ సుభాష్ చందర్, రెవెన్యూ సిబ్బంది, మానం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ బుధవారం సన్మానించారు. ఇలాంటి అవార్డులు మరిన్ని అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

సన్మానం

ఉట్నూర్‌రూరల్: మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దాసండ్ల ప్రభాకర్‌ను బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ సన్మానించారు. ఉట్నూర్‌లో బుధవారం ఆయన్ను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

తలమడుగు: మండలంలోని సకినాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ నిధుల రూ.5 లక్షలతో నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాల్‌ను బుధవారం జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మారుతి పదవీకాలం ముగియడంతో ఆయన్ను సన్మానించారు. సర్పంచ్‌ను పలువురు అభినందించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎంపీ, జెడ్పీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సకినాపూర్ ఎంపీటీసీ రమేశ్‌రెడ్డి, సుంకిడి ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ జెడ్పీటీసీ బాబన్న పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

తాంసి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి ప్రాథమిక పాఠశాలలో వివిధ ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. అనంతరం సర్పంచ్ పదవీకాలం ముగియడంతో కళ్యాణి, గంగయ్య దంపతులను సన్మానించారు. ఎంఈవో శ్రీకాంత్, హెచ్‌ఎం జ్యోతి, పాఠశాల చైర్మన్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

పాఠశాల ప్రహరీ పనులు

బజార్‌హత్నూర్: మండలంలోని గంగాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ పనులను ఎంపీటీసీ సోన్‌టాకే గజానంద్ బుధవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.5.12 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎంపీటీసీ తెలిపారు. సర్పంచ్ ఆడే శ్రీరాం, జేఈ నర్సింగ్, పంచాయతీ కార్యదర్శి రెడ్డినాయక్, మధుకర్, గోవింద్, సీతారాం పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కష్టపడి పనిచేయాలి



ఉట్నూర్‌రూరల్: సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ జైవంత్‌రావు

• జెడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్: గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తే పేరు చరిత్రలో నిలిచిపోతుందని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐదేళ్ల సర్పంచ్ పదవీ కాలం ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్‌ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లుగా నార్నూర్ సర్పంచ్‌గా హ్యాట్రిక్ సాధించడంతోపాటు పట్టణాలకు దీటుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పనిచేసే నాయకులు, ప్రజాప్రతినిధులను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అఆన్నరు. నార్నూర్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఢిల్లీ స్థాయి, జిల్లాస్థాయిలో అవార్డులు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకుడు యూనస్ అక్బని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగరావు, పీఏసీఎస్ చైర్మన్ ఆడే సురేష్, డైరెక్టర్ కాంతారావు దుర్గే, ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్, జేఏసీ నాయకుడు నారాయణ నాయక్, గిరిజనేతరుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ దాదేఆలీ, అన్నాభావు సాఠె కమిటీ మండల అధ్యక్షుడు కోర్రెల మహేందర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న జెడ్పీచైర్మన్

సర్పంచుల సేవలు అభినందనీయం

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతంలో గ్రామాల అభివృద్ధికి పాటుపడిన సర్పంచుల సేవలు అభినందనీయమని ఎంపీపీ జైవంత్‌రావు అన్నారు. ఉట్నూర్ మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులను వైస్ ఎంపీపీ బాలాజీ, ఎంపీడీవో తిరుమలతో కలిసి ఆయన సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. సర్పంచులు మల్లిక, అంకవ్వ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: రుయ్యాడి గ్రామంలో సర్పంచ్ పోతరెడ్డిని గ్రామస్తులు బుధవారం సన్మానించారు. గ్రామస్తులు శ్రీనివాస్, గంగాధర్, ప్రకాశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

• ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మండలంలోని యాపల్‌గూడలో ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 100 మంది లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నికల కోసం పథకాలు ప్రకటించి ఎన్నికలు పూర్తికాగానే మర్చిపోవడం సర్వసాధారణంగా మారిందన్నారు. తాను గెలిచినా, ఓటమి చెందినా ప్రజల మధ్యనే ఉంటున్నానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతిఒక్కరికి అందేలా చూస్తానన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సీఐని కలిసిన తొడసం వంశస్తులు

నార్నూర్: నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన రహీం పాషాను బుధవారం సీఐ కార్యాలయంలో తొడసం వంశస్తులు సన్మానించారు. ఆదివాసీ గిరిజనుల చరిత్ర, తొడసం వంశస్తుల ఆరాధ్య దైవం ఖందేవ్ ఆలయ చరిత్ర వివరించినట్లు వారు తెలిపారు. ప్రతి ఏడాది పుష్యమాసంలో జరిగే జాతర విజయవంతానికి సహకరించాలని కోరినట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోడసం నాగరావు పేర్కొన్నారు. కటోడ తులసి తెలంగా పటేల్, సోంజి, కాశీరామ్, పాండు, రాము ఉన్నారు.

సర్పంచ్ కప్ ట్రోఫీ ఆవిష్కరణ

నేరడిగొండ: మండల కేంద్రంలో ప్రతిఏటా నిర్వహించే సర్పంచ్ కప్ టీ-20 లీగ్ ట్రోఫీని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం ఆవిష్కరించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. నేరడిగొండ సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, నేరడిగొండ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్ రెడ్డి, నేరడిగొండ క్రికెట్ క్లబ్ సభ్యులు జాదవ్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు ప్రారంభం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని నాగాపూర్, మత్తడి నూతన గ్రామ పంచాయతీ భవనాలను బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, డీఎల్‌పీవో భిక్షపతిగౌడ్, ప్రత్యేక అధికారి మహేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

బోథ్: సొనాలలోని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జనవరిలో 20 పని దినాలకుగాను పూర్తిగా హాజరైన విద్యార్థులకు హెచ్‌ఎం రడాపు మధుసూదన్ బుధవారం బహుమతులు అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు గీతావాణి, శ్రావణి, నాగుబాయి ఉన్నారు.

కుష్ఠుపై అవగాహన అవసరం

ఇచ్చోడ: కుష్ఠువ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని హెల్త్‌అసిస్టెంట్ రాథోడ్ కైలాస్, ఉత్తంసింగ్ అన్నారు. బుధవారం కోకస్‌మన్నూర్‌లో కుష్ఠువ్యాధి నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఏఎన్‌ఎం తులిసి, సర్పంచ్ బత్తుల గంగారాం, గ్రామస్తులు నరాల శ్రీనివాస్, తుకారాం, కృష్ణంరాజు, లచ్చన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

బజార్‌హత్నూర్: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఎదగాలని ఎంపీడీవో రాథోడ్ రాధ తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సాంకేతిక విద్య కోసం రిటైర్డ్ టీచర్లు ప్రేంసింగ్, లక్కం శంకర్ విరాళంగా అందించిన రూ.20 వేల విలువ గల టీవీని బుధవారం అందజేశారు. ఎంపీటీసీ లక్కం తిరుమల, ఎస్‌ఎంసీ చైర్మన్ గాండ్ల రమేష్, హెచ్‌ఎం కౌసల్య, ఉపాధ్యాయులు వెంకటరమణ, భూలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

కళాశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

బోథ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేశ్ జాదవ్, ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ భగవాన్లు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ కళాశాలను తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు లక్ష్మణ్, నగేశ్, సంజీవ్‌రెడ్డి, నాందేవ్ పాల్గొన్నారు.